క్లుప్తంగా

చెకుముకి పోటీల్లో విద్యార్థుల సత్తా



గెలుపొందిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

గోనెగండ్ల: విద్యార్థులు సైన్స్‌పై ఆసక్తి పెంచుకోవాలని గోనెగండ్ల హైస్కూల్ హెచ్‌ఎం నాగభూషణం సూచించారు. గురువారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో విద్యార్థులకు చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ మండల స్థాయి పోటీ పరీక్ష నిర్వహించారు. ఈ పరీక్షలో గోనెగండ్ల హైస్కూల్ మొదటి స్థానం, కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల రెండవ స్థానం, మూడో స్థానంలో ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులు గెలుపొందారు. విజేతలకు సర్టిఫికెట్లు అందజేశారు. గెలుపొందిన విద్యార్థులు జనవరి 7న జిల్లాస్థాయి పరీక్షలో పాల్గొంటారని తెలిపారు. జన విజ్ఞాన వేదిక జిల్లా సైన్స్ కోఆర్డినేటర్ విజయ్‌కుమార్, యూటీఎఫ్ మండల అధ్యక్షుడు మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ పంపిణీ



స్టడీ మెటీరియల్ అందజేస్తున్న పూర్వ విద్యార్థులు

తుగ్గలి: మండల పరిధిలోని పెండేకల్లు రైల్వే జంక్షన్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు గురువారం స్టడీ మెటీరియల్ అందజేశారు. పాఠశాల పూర్వ విద్యార్థులు చంద్రశేఖర రెడ్డి, విశ్వనాథ్, రంగన్న, శ్రీనివాసులు, ప్రహ్లాదయ్య, కిరణ్, రామాంజనేయులు సొంత డబ్బు వెచ్చించి కొనుగోలు చేసిన స్టడీ మెటీరియల్‌ను హెచ్‌ఎం నరేంద్ర చేతులమీదుగా పంపిణీ చేశారు. స్టడీ మెటీరియల్‌ను సద్వినియోగం చేసుకుని పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించాలని హెచ్‌ఎం సూచించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులను హెచ్‌ఎం, ఉపాధ్యాయులు అభినందించారు.

ఉచిత విద్యుత్‌కు దరఖాస్తు చేసుకోండి



దరఖాస్తులను పరిశీలిస్తున్న నోడల్ అధికారి యల్లప్ప

ఆలూరు: బోరుబావులు కలిగిన రైతులు ఉచిత విద్యుత్‌ను సద్వినియోగం చేసుకోవాలని విద్యుత్ శాఖ కన్‌స్ట్రక్షన్ నోడల్ అధికారి యల్లప్ప సూచించారు. ఆలూరు విద్యుత్ శాఖ ఏడీఈ నాగేంద్ర సమక్షంలో సబ్‌డివిజన్ పరిధిలోని 8 విద్యుత్ సబ్ స్టేషన్ల పరిధిలో వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల కోసం రైతులు అందజేసిన దరఖాస్తులను ఆయన పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ.. బోరుబావులు కలిగిన రైతులు వ్యవసాయ విద్యుత్ కోసం పట్టాదారు పాసుపుస్తకాలు, ఆధార్, బ్యాంకు ఖాతా జిరాక్స్ పత్రాలను గ్రామాల్లోని హెల్పర్లకు అందజేయాలని సూచించారు. ఈ మేరకు ఏఈ, ఎల్‌ఐలు అవగాహన కల్పించాలన్నారు.

26న వృషభాల బండలాగుడు పోటీలు

తుగ్గలి: మునిరంగస్వామి తిరునాల పురస్కరించుకుని ఈ నెల 26న లింగనేనిదొడ్డిలో వృషభాల రాతి దూలం లాగే పోటీలు నిర్వహించనున్నట్లు గ్రామస్తులు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అంతర్ రాష్ట్రస్థాయి న్యూ కేటగిరీ విభాగంలో నిర్వహించే పోటీల్లో విజేతగా నిలిచిన వృషభ యజమానులకు వరుసగా దాతలు లింగనేనిదొడ్డి కుమ్మరి నెట్టి కంటయ్య రూ.40 వేలు, రూ.30 వేలు, రూ.20 వేలు, బొందిమడుగుల ఫీల్డ్ అసిస్టెంట్ మునిస్వామి రూ.10 వేలు, వైఎస్సార్‌సీపీ నాయకుడు మునిరంగారెడ్డి రూ.5 వేలు అందించనున్నట్లు వివరించారు. ఆసక్తి గల వృషభ యజమానులు 80747 98663 ఫోన్ నంబర్‌ను సంప్రదించి పేర్లు నమోదు చేసుకోవాలన్నారు.

తలనీలాల వేలం పాట వాయిదా

మద్దికెర: మండల పరిధిలోని పెరవలి గ్రామంలో వెలసిన శ్రీరంగనాథ స్వామి దేవాలయంలో గురువారం నిర్వహించాల్సిన తలనీలాలు, మిశ్రమ బియ్యం పోగుచేసుకునే హక్కులకు సంబంధించి వేలంలో పాల్గొనేందుకూ ఎవరూ ముందుకు రావడంతో వేలంపాటను జనవరి 3వ తేదీకి వాయిదా వేసినట్లు ఈఓ చంద్రశేఖర్ రెడ్డి, చైర్మన్ దస్తగిరిగౌడ్ తెలిపారు. ఆలయంలో భక్తులు సమర్పించిన కొబ్బరి చిప్పలను ఏడాదిపాటు సేకరించుకొనే హక్కులను గ్రామానికి చెందిన నరసింహులు రూ.33 వేలకు వేలంపాట ద్వారా దక్కించుకున్నట్లు వారు వెల్లడించారు.

పంట నమోదు చేయించుకోండి

హాలహర్వి: రైతులు రబీలో సాగుచేసిన పంటల వివరాలను ఈ–క్రాప్‌లో నమోదు చేయించుకోవాలని ఏఓ శివశంకర్ సూచించారు. ఈ మేరకు గురువారం మండలంలోని బాపురంలో రైతులు సాగుచేసిన వరి, జొన్న పంటలను ఆయన పరిశీలించారు. రైతులకు పలు సూచనలు చేశారు. రైతులు ఈ నెల 31వ తేదీలోపు పంటల నమోదు చేయించుకోవాలన్నారు. వ్యవసాయ సిబ్బంది వెంట ఉన్నారు.



ఆలూరులో కేక్ కట్ చేస్తున్న గుమ్మనూరు నారాయణస్వామి




నందవరంలో కేక్ కట్ చేస్తున్న సర్పంచ్ తోట సావిత్రి



గోనెగండ్ల మోడల్ స్కూల్‌లో విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేస్తున్న ఎంపీపీ టీ.నసురుద్దీన్



జొన్నగిరిలో కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



బనవాసి ఎస్సీ కాలనీలో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే చెన్నకేశవ రెడ్డి

పండగలా జగనన్న పుట్టినరోజు వేడుకలు

- పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు, కేక్ కటింగ్‌లు, బైక్ ర్యాలీలు
- జననేత చిత్రపటాలకు పాలాభిషేకం
- ఉత్సాహంగా పాల్గొన్న పార్టీ శ్రేణులు





ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవికి కేక్ తినిపిస్తున్న గురుకుల పాఠశాల విద్యార్థులు, ఎమ్మిగనూరులో రక్తదాన శిబిరాన్ని పరిశీలిస్తున్న ఎర్రకోట జగన్‌మోహన్ రెడ్డి

పత్తికొండటౌన్: పేదల సంక్షేమం కోసం నిరంతరం తపించే నాయకుడు వైఎస్ జగనన్న అని ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి అన్నారు. పత్తికొండ ఏపీఆర్ బాలుర గురుకుల పాఠశాలలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బర్త్‌డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల సమక్షంలో ఎమ్మెల్యే కేక్‌ను కట్ చేశారు. 8వ తరగతి విద్యార్థులకు ప్రభుత్వం సరఫరా చేసిన ట్యాబ్‌లను పంపిణీ చేశారు. అనంతరం మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. స్థానిక ప్రభుత్వాసుపత్రిలో రోగులు, బాలింతలకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. ఆస్పత్రి ఆవరణలో మొక్కలు నాటారు. హోసూరు రోడ్డులోని వృద్ధాశ్రమంలో అన్నదానం చేశారు. గురుకుల ప్రిన్సిపాల్ శ్రీనివాసరెడ్డి, నాయకులు ఎస్.నాగరత్నమ్మ, ఉరుకుందమ్మ, కొమ్ముదీపిక, శ్రీరంగడు, నాగరాజు, నీలకంఠ, అంజినయ్య, శ్రీరాములు, ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. వైఎస్సార్‌సీపీ యువజన విభాగం నాయకుడు దినేశ్‌రాయల్ ఆధ్వర్యంలో స్థానిక మద్రాసేపేట బాలికల ప్రాథమిక పాఠశాలలో, స్థానిక భవిత కేంద్రంలో దివ్యాంగ పిల్లల మధ్య కేక్ కట్‌చేసి అందరికీ స్వీట్లు పంపిణీ చేశారు. విద్యార్థులకు నోట్‌పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు.

ఎమ్మిగనూరుటౌన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా పార్టీ నేతల ఆధ్వర్యంలో పలు సేవాకార్యక్రమాలు చేపట్టారు. పట్టణంలోని వైఎస్సార్ విగ్రహానికి సీనియర్ నాయకుడు ఎర్రకోట జగన్‌మోహన్ రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. వైస్ చైర్మన్ నజీర్‌అహమ్మద్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించగా 50 మందికి పైగా రక్తదానం చేశారు. వైఎస్సార్‌సీపీ పట్టణ అధికార ప్రతినిధి సునీల్‌కుమార్ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పాలు, బ్రెడ్లు, పండ్లను పంపిణీ చేశారు. వైద్యాధికారి బాలాజీకుమార్, ఎంపీపీ కేశన్న, వైస్ చైర్మన్ నజీర్‌అహమ్మద్, యుకే రాజశేఖర్, షబ్బీర్ అహమ్మద్, సునీల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆలూరు: ఆలూరులో మంత్రి తనయుడు గుమ్మనూరు ఈశ్వర్ ఆధ్వర్యంలో స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయం నుంచి ఆస్పరిలోని అంబేడ్కర్ సర్కిల్ వరకు ప్రజాప్రతినిధులు, కార్యకర్తలతో బైక్ ర్యాలీ నిర్వహించారు. అలాగే వైఎస్సార్‌సీపీ నాయకుడు గుమ్మనూరు నారాయణస్వామి, శ్రీనివాసులు, నారాయణ, మారయ్య తదితరులు ఆలూరు మండల కన్వీనర్ వీరేష్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. స్థానిక విభిన్న ప్రతిభావంతుల పాఠశాలలో వైఎస్సార్‌సీపీ జిల్లా కోశాధికారి కాపు మధుసూదన్ రెడ్డి దివ్యాంగ విద్యార్థులకు మిఠాయిలను పంచిపెట్టారు. పాఠశాలకు బీరువా, ఏపీ మోడల్ స్కూల్‌కు బ్యాడ్మింటన్ కిట్, అరికెర గురుకుల కళాశాలకు బీపీ మిషన్ అందజేశారు.

నందవరం: మండల కేంద్రంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ శివారెడ్డిగౌడ్ నేతృత్వంలో గ్రామ సర్పంచ్ తోట సావిత్రి కేక్ కట్ చేశారు. కనకవీడు గ్రామంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కేఆర్ లక్ష్మీకాంతరెడ్డి కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి వేడుకలు చేసుకున్నారు.అలాగే ముగతిలో సర్పంచ్ విరుపాక్షిరెడ్డి, సోమలగూడూరులో వెంకటేశ్వరరెడ్డి, ప్రకాష్‌రెడ్డి, మాచాపురంలో కోటేశ్వర్, గాలెన్న, నదికైరవాడిలో జేసీఎస్ మండల కన్వీనర్ చాంద్‌బాషా, డీలర్ వెంకటేష్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు.

వెల్దుర్తి(కృష్ణగిరి): వెల్దుర్తి మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు బొమ్మన రవిరెడ్డి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. శాంతిరాం ఆసుపత్రి వైద్య నిపుణులు చికిత్సలందించారు. శిబిరాన్ని పార్టీ పట్టణ కన్వీనర్ వెంకట్ నాయుడు పర్యవేక్షించారు. అలాగే వెల్దుర్తి మండల పరిధిలోని సూదేపల్లె జెడ్పీ హైస్కూల్‌లో హెచ్‌ఎం వరలక్ష్మి ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించి 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు.

పత్తికొండ రూరల్: పోచిమిరెడ్డి సేవాదళ్ ఆధ్వర్యంలో చక్రాళ్ల రోడ్డులోని వైఎస్సార్ సర్కిల్‌లో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పోచిమిరెడ్డి మురళీధర్‌రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. కేక్‌కట్ చేసి పేదలకు అన్నదానం చేశారు. అలాగే శారద వృద్ధాశ్రమంలో అన్నదానం చేశారు.

గోనెగండ్ల: మండలంలోని గోనెగండ్ల, అలువాల, హెచ్ కైరవాడి, పెద్దమరివీడు, గంజిహళ్లి, కులుమాల తదితర గ్రామాల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ జన్మదిన వేడుకలను గురువారం వైఎస్సార్‌సీపీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. గోనెగండ్ల మోడల్ స్కూల్‌లో ఎంపీపీ టీ.నసురుద్దీన్ విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేశారు. సహకార సంఘంలో మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ ఎస్‌బీ మన్సూర్, సింగిల్ విండో అధ్యక్ష, ఉపాధ్యక్షులు తిరుమల రెడ్డి, భాస్కర్, పార్టీ మండల కన్వీనర్ దొరబాబు కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు.

తుగ్గలి: మండలంలోని పెండేకల్లు, జొన్నగిరిలో వైఎస్సార్‌సీపీ నాయకులు కేక్ కట్ చేసి స్వీట్లు పంచి పెట్టారు. నాయకులు ప్రభాకర్ రెడ్డి, బీమా నాయక్, బసిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



వృద్ధురాలికి కేక్ తినిపిస్తున్న మాజీ ఎంపీపీ నాగరత్నమ్మ



వెల్దుర్తిలో కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్న దృశ్యం

మద్దికెర: మండలంలోని మద్దికెర, ఎం.అగ్రహారం గ్రామాలలో సీఎం వైఎస్ జగన్ పేరిట కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. జెడ్పీటీసీ మురళీధర్‌రెడ్డి, సర్పంచులు బండారు సుహాసిని, మల్లికార్జున, విజయుడు, ఐడీసీ డైరెక్టర్ వెంకటేశ్వర్లు, శాంతన్న, మండల కన్వీనర్ వెంకటేశ్వర్లు, వైస్ ఎంపీపీ మహేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కృష్ణగిరి: స్థానిక బస్టాండ్‌లో వైఎస్సార్ విగ్రహం వద్ద ఎంపీపీ డాక్టర్ కంగాటి వెంకటరామిరెడ్డి, జెడ్పీటీసీ కేఈ సుభాషిణిలు పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. పార్టీ మండల అధ్యక్షుడు ఆర్‌బీ వెంకటరాముడు, సొసైటీ చైర్మన్ బ్రహ్మానందరెడ్డి, మాధవరావు, మండల కో–ఆప్షన్ మెంబర్ నక్క షాలుమియ్యా, వైస్ ఎంపీపీ రాజేష్, సర్పంచ్ గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

దేవనకొండ: స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో జెడ్పీటీసీ రామకృష్ణ, మండల కన్వీనర్ కప్పట్రాళ్ల మల్లికార్జున ఆధ్వర్యంలో, ల్లెడబుడకల గ్రామంలో వైఎస్సార్‌సీపీ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు కప్పట్రాళ్ల బొజ్జమ్మ ఆధ్వర్యంలో కేకు కట్ చేసి అందరికీ పంచి పెట్టారు.



దేవనకొండలో కేకు కట్ చేస్తున్న జెడ్పీటీసీ సభ్యుడు కిట్టు, కప్పట్రాళ్ల మల్లికార్జున

ఆస్పరి: మండలంలో వైఎస్సార్‌సీపీ యువ నాయకుడు గుమ్మనూరు ఈశ్వర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. పెద్ద ఎత్తున బాణసంచా పేల్చుతూ సంబరాలు చేసుకున్నారు. పార్టీ శ్రేణులతో కలిసి ఆస్పరి నుంచి ఆలూరు వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు.

హాలహర్వి: మండలం కేంద్రంతో పాటు గూళ్యం, నిట్రవట్టి, విరుపాపురం తదితర గ్రామాల్లో వైఎస్సార్ సీపీ శ్రేణులు కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. బైకు ర్యాలీ చేపట్టారు. సీఎం వైఎస్ జగన్ బ్యానర్‌కు పాలాభిషేకం చేశారు.జెడ్పీటీసీ లింగప్ప, మండలాధ్యక్షుడు భీమప్పచౌదరి, గుమ్మనూరు మహేంద్ర, వైస్ ఎంపీపీ నగేష్, సర్పంచ్ నాగేంద్ర పాల్గొన్నారు.

చిప్పగిరి: స్థానిక అంబేడ్కర్ కూడలిలో వైఎస్సార్ సీపీ నాయకులు భారీ కేక్ కటింగ్ నిర్వహించారు. నాయకులు గుమ్మనూరు శ్రీనివాసులు, నారాయణ, జూటూరు హేమలత, మారయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆలూరు రూరల్: ఆలూరులోని ప్రభుత్వ ఆస్పత్రిలో వైఎస్సార్‌సీపీ నాయకులు రామాంజినేయులు, శివ, గోవిందప్ప ఆధ్వర్యంలో రోగులకు పండ్లు,బ్రెడ్లు పంపిణీ చేశారు. అలాగే అరికెర గ్రామంలో నాయకులు వెంకటేశులు, ఉరుకుంద ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు.



పత్తికొండలో అన్నదానం చేస్తున్న పి.మురళీధర్ రెడ్డి



కృష్ణగిరిలో కేక్ కట్ చేస్తున్న ఎంపీపీ డాక్టర్ కంగాటి వెంకటరామిరెడ్డి



చిప్పగిరిలో కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



ఆస్పరిలో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న గుమ్మనూరు ఈశ్వర్, వైఎస్సార్‌సీపీ నాయకులు

హొళగుంద: ఎల్లార్తి శేక్షావలి, షాషావలి దర్గాల్లో సర్పంచ్ కురువ చామేండేశ్వరి ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ నాయకులు ఎస్కే గిరి, దర్గన్న, షాపీర్‌ఖాన్, ఈరన్న తదితరులు 300 మందికి అన్నదానం చేశారు.



మద్దికెరలో వైఎస్ జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



కేక్ కట్ చేసి కార్యకర్తలకు తినిపిస్తున్న కప్పట్రాళ్ల బొజ్జమ్మ



హాలహర్విలో సీఎం వైఎస్ జగన్ ఫ్లెక్సీకి పాలాభిషేకం చేస్తున్న నాయకులు



ఆలూరు ఆస్పత్రిలో రోగులకు బ్రెడ్, పండ్లు అందిస్తున్న దృశ్యం



ఎల్లార్తిలో అన్నదానం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

విద్యతోనే బంగారు భవిష్యత్తు

సాక్షి నెట్‌వర్క్: విద్యార్థుల బంగారు భవిష్యత్తే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యారంగంలో విప్లవాత్మక సంస్కరణలకు శ్రీకారం చుట్టారని ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి అన్నారు. గురువారం మండల పరిధిలోని హోసూరు జెడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తీసకొచ్చిన ఘనత సీఎం వైఎస్ జగన్‌కే దక్కుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న వసతులు, అవకాశాలను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. హెచ్‌ఎం, ఉపాధ్యాయులు, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.



హోసూరులో విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి

- ఆలూరులోని ప్రభుత్వ బాలుర-2 పాఠశాలలో వైఎస్సార్‌సీపీ నాయకుడు నారాయణ స్వామి, ఎంపీపీ రంగమ్మ, జెడ్పీటీసీ ఏరూరు శేఖర్ విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. తహసీల్దార్ రామాంజినేయులు, ఎంపీడీఓ అల్లబకష్, ఎంఈఓలు కోమలాదేవి, చిరంజీవి రెడ్డి పాల్గొన్నారు.
- ఆస్పరి జిల్లా పరిషత్ హైస్కూల్లో 8వ తరగతి చదువుచున్న 130 మంది విద్యార్థులకు ట్యాబ్‌లను ఏంఈఓ- 2 తిరుమలరావు, హెచ్‌ఎం విజయకుమారి, పీఎంసీ చైర్మన్ కట్టెల గోవర్ధన పంపిణీ చేశారు.
- ఎమ్మిగనూరు ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో మండల స్పెషల్ ఆఫీసర్ విజయ్‌కుమార్, ఎంపీడీఓ బంగారమ్మ, ఎంఈఓలు ఆంజినేయులు, మధుసుదన్‌రాజు 153 మంది విద్యార్థులకు హెచ్‌ఎం చిత్రలేఖతో కలిసి ట్యాబులు పంపిణీ చేశారు.
- ముగతి గ్రామంలోని మోడల్ స్కూల్‌లో 98 మంది విద్యార్థులకు ఎంఈఓలు సుదర్శన్‌రెడ్డి, రఘునాథ్, గ్రామ సర్పంచ్ విరుపాక్షిరెడ్డి చేతుల మీదుగా ట్యాబులు అందజేశారు.
- గోనెగండ్ల మోడల్ స్కూల్‌లో 8వ తరగతి విద్యార్థులకు ఎంపీపీ టీ.నసురుద్దీన్, యూత్ అధ్యక్షుడు బందెనవాజ్, ఎంఈఓలు రామాంజినేయులు, నీలకంఠ, ఎంపీడీఓ నాగేష్‌తో కలిసి ట్యాబ్‌లను పంపిణీ చేశారు.
- పెరవలి గ్రామంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు జడ్పీటీసీ మురళీధర్‌రెడ్డి, ఎంఈఓ గోపాల్, సర్పంచ్ మల్లికార్జున ట్యాబ్‌లు పంపిణీ చేశారు.



ఆలూరులో ట్యాబులు అందుకున్న విద్యార్థులతో గుమ్మనూరు నారాయణస్వామి

- జొన్నగిరి జెడ్పీహెచ్ఎస్‌లో 140 మంది విద్యార్థులకు ఎంఈవో–2 రామవెంకటేశ్వర్లు, వైస్ ఎంపీపీ నాగప్ప, పీఎంసీ చైర్మన్ రఘుతో కలిసి ట్యాబ్‌లు పంపిణీ చేశారు.
- వెల్దుర్తి కేజీబీవీలో విద్యార్థులకు ఎస్ఓ షాకీరాబేగం ఆధ్వర్యంలో ట్యాబ్‌ల పంపిణీ జరిగింది. ఎస్సీ కార్పొరేషన్ జిల్లా ఈడీ శ్రీనివాసకుమార్, జెడ్పీటీసీ సభ్యుడు దాదిపోగు సుంకన్న, ఎంఈఓలు ఇందిర, రమేష్ పాల్గొన్నారు.
- హాలహర్వి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 79 ట్యాబ్‌లను ఎంఈఓలు ఈరన్న, శ్రీనివాసరెడ్డి విద్యార్థులకు పంపిణీ చేశారు.
- హొళగుంద మండలం వందవాగిలి కన్నడ, తెలుగు ప్రాథమికోన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు వైఎస్సార్‌సీపీ యువ నాయకులు గుమ్మనూరు ఈశ్వర్, మహేంద్ర ట్యాబ్‌లు పంపిణీ చేశారు.
- కంబాలపాడు గ్రామంలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు ఎంపీపీ డాక్టర్ కంగాటి వెంకటరామిరెడ్డి, జెడ్పీటీసీ కేఈ సుభాషిణి ట్యాబ్‌లను పంపిణీ చేశారు.

ఆడుదాం ఆంధ్ర విజయవంతం చేద్దాం



క్రీడల నిర్వహణపై సూచనలిస్తున్న ఎస్సీ కార్పొరేషన్ జిల్లా ఈడీ శ్రీనివాసకుమార్

వెల్దుర్తి(కృష్ణగిరి): గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులను గుర్తించి వారి ప్రతిభను వెలికితీసేందుకు ఈనెల 26వ తేదీ నుంచి క్రికెట్, ఖోఖో, బ్యాడ్మింటన్ డబుల్స్, కబడ్డీ, వాలీబాల్ ఈవెంట్లలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఆడుదాం–ఆంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని వెల్దుర్తి మండల ప్రత్యేకాధికారి, ఎస్సీ కార్పొరేషన్ జిల్లా ఈడీ శ్రీనివాసకుమార్ పిలుపునిచ్చారు. గురువారం మండల పరిషత్ కార్యాలయ సమావేశ భవనంలో తహసీల్దార్ శివరాముడు, ఈఓఆర్డీ నరసింహులు, ఎంఈఓ-2 రమేష్‌తో కలిసి మండలంలోని వివిధ పాఠశాలల పీడీలు, పీఈటీలు, పంచాయతీ, సచివాలయాల సెక్రటరీలతో సమావేశం నిర్వహించారు. సచివాలయాల పరిధిలో గ్రామస్థాయి పోటీల నిర్వహణపై అవగాహన కల్పించారు.

కృష్ణగిరి: ఈ నెల 26 నుంచి అన్ని గ్రామ సచివాలయాల పరిధిలో ఆడుదాం–ఆంధ్ర క్రీడాపోటీలు పకడ్బందీగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని మండల ప్రత్యేకాధికారి, జిల్లా బీసీ సంక్షేమాధికారి వెంకటలక్ష్మమ్మ ఆదేశించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఎంపీడీఓ రామస్వామి అధ్యక్షతన మండలంలని అధికారులకు క్రీడాపోటీల నిర్వహణపై పలు సూచనలు చేశారు. అనంతరం కంబాలపాడు బీసీ హాస్టల్‌ను ఆకస్మికంగా తనిఖీచేశారు. పదో తరగతిలో వందశాతం ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలని వార్డెన్ శంకర్‌కు సూచించారు.

సేవా కార్యక్రమాలపై అభినందన



కార్యకర్తలను అభినందిస్తున్న మంత్రి గుమ్మనూరు

ఆలూరు: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినం పురస్కరించుకుని నియోజకవర్గవ్యాప్తంగా సేవా కార్యక్రమాలు చేపట్టిన ప్రజాప్రతినిధులు, నాయకులను మంత్రి గుమ్మనూరు జయరాం అభినందించారు. ఆయన మాట్లాడుతూ.. సంక్షేమ సారథి జగనన్నపై ఉన్న అభిమానాన్ని ఆయన పుట్టినరోజున జనం వివిధ కార్యక్రమాల ద్వారా బయటపెట్టారన్నారు. ఆలూరు నుంచి ఆస్పరి అంబేడ్కర్ సర్కిల్ వరకు బైక్ ర్యాలీ చేపట్టిన కార్యకర్తలను అభినందించారు.

ప్రతిఒక్కరికీ సొంతిల్లు ప్రభుత్వ ధ్యేయం



బనవాసిలో ఇళ్ల పట్టాలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి



ఎమ్మిగనూరులో ఫిష్‌ఆంధ్ర రెస్టారెంట్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

ఎమ్మిగనూరురూరల్: ప్రజా సంక్షేమమే ధ్యేయంగా, ప్రజల వద్దకే పాలన తెచ్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందని ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి పేర్కొన్నారు. గురువారం సాయంత్రం మండల పరిధిలోని బనవాసి గ్రామంలో ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ సందర్భంగా.. ఆయన మాట్లాడుతూ పేదలకు ఇళ్ల స్థలాల పంపిణీని తెలుగుదేశం నాయకులు అడ్డుకునేందుకు కోర్టులో కేసు వేశారని, కేసు గెలిచి పట్టాలు అందిస్తున్నామని చెప్పారు. జవహార్ నవోదయ విద్యాలయం ఎదురుగా 13.89 ఎకరాల్లో 415 మంది బనవాసి, పరామాన్‌దొడ్డి గ్రామాల ప్రజలకు ఇళ్ల పట్టాలు ఇస్తున్నట్లు తెలిపారు. పేదల అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని రానున్న ఎన్నికల్లో మరోసారి ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. వైస్సార్‌సీపీ మండల కన్వీనర్ బీఆర్ బసిరెడ్డి, సర్పంచ్ లక్ష్మీదేవి, నల్లారెడ్డి, ప్రతాప్ రెడ్డి, తహసీల్దార్ ఆంజనేయులు, హౌసింగ్ డీఈ ప్రసాద్, నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు. అలాగే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఎస్సీ కాలనీలో ఎమ్మెల్యే చెన్నకేశవ రెడ్డి కేక్ కట్ చేసి స్థానికులకు పంచిపెటారు.

మత్స్య ఉత్పత్తుల వినియోగం పెరగాలి

మత్స్య ఉత్పత్తుల వినియోగం పెంచే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తోందని ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి పేర్కొన్నారు. పట్టణంలో మత్స్య శాఖ సహకారంతో ఏర్పాటు చేసిన హేమశ్రీ ఫిష్‌ఆంధ్ర రెస్టారెంట్‌ను గురువారం ఫిషరీష్ పీడీ శ్యామల, మెప్మా పీడీ నాగశివవల్లి, మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు ఎర్రకోట జగన్‌మోహన్‌రెడ్డి, పట్టణ మెప్మా అధ్యక్షురాలు హేమలతారెడ్డిలతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఫిష్‌ఆంధ్ర అవుట్‌లెట్లు, రెస్టారెంట్లను ఏర్పాటు చేస్తూ సీ ఫుడ్‌ను ప్రజలకు అందించడం ద్వారా ఆ రంగంలో ఉన్న వారికి ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని పేర్కొన్నారు. నిర్వాహకులు పాలశ్రీనివాసరెడ్డి, పట్టణ సీఐ మధుసుదన్‌రావు, వైఎస్ఆర్‌సీపీ నాయకులు జానకిరామిరెడ్డి, ప్రమోద్‌కుమార్‌రెడ్డి, యుకె రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

రెండు తలల దూడ జననం



చిట్యాలలో రెండు తలలతో జన్మించిన దూడ

కృష్ణగిరి: మండల పరిధిలోని చిట్యాల గ్రామంలో గురువారం ఓ గేదెకు రెండు తలలతో దూడ జన్మించింది. గ్రామానికి చెందిన ఉలువ రామకృష్ణ అనే రైతుకు చెందిన గేదె ఈనడంతో దూడ పుట్టింది. దూడకు రెండు తలలు, ఒకటే శరీరం ఉండటంతో చేసేందుకు స్థానికులు ఎగబడ్డారు. పుట్టిన 15 నిమిషాలకే దూడ మృతి చెందింది. పిండం అభివృద్ధి చెందే క్రమంలో ఏర్పడే జన్యు లోపం వల్ల అరుదుగా ఇలాంటి దూడలు జన్మిస్తాయని, ఇలాంటి దూడలు బతకతం కష్టమేనని కంబాలపాడు పశువైద్యాధికారి రమేష్ తెలిపారు.

పశువుల దాణా పంపిణీ

హొళగుంద: మండలంలో కరువు పరిస్థితులు నెలకొనడంతో రిలయన్స్ ఫౌండేషన్, ఆర్డీప్ స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో మేకలు, గొర్రె పిల్లల యజమానులకు గురువారం ఉచితంగా దాణా పంపిణీ చేశారు. ఆర్డీప్ సంస్థ ప్రతినిధి నాగరాజు మాట్లాడుతూ కరువు పరిస్థితుల్లో జీవాల్లో రోగ నిరోధక శక్తి పెంచేందుకు దాణా పంపిణీ చేపట్టినట్లు వెల్లడించారు. గ్రామపెద్దలు సోమప్ప, రవి, మరిమల్ల, వెటర్నరీ సహాయకుడు మడివాళప్ప, రైతులు పాల్గొన్నారు.